# మనలోనే వుంది

మా ఊళ్ళో బస్సులతో ఓ పెద్ద న్యూసెన్సు. నాలుగు గంటల బస్సు మూడూ ముప్పావుకే వచ్చే అవకాశముంది కాబట్టి ఓ పావుగంట ముందే ఇంట్లోంచి బయల్దేరి బస్సు స్టాపులో ఎదురుచూస్తూ కూర్చోవాలి. బస్సు సాధారణంగా అరగంట నుంచి గంట లేటుగా వస్తుంది.

నేను, శ్రీమతి బస్సులను తిట్టుకుంటూ బస్సు స్టాపులో కూర్చున్నాం. అప్పటికీ బస్సు కోసం గంట నుంచి ఎదురుచూస్తున్నాం. ఎక్కడా అయిపూ జాడా లేదు.

ఈలోగా విశ్వనాథం మాతో వచ్చి కలిశాడు. అతడు పనిచేసే ఆఫీసు వేరయినా మేము ఒకే వీధిలో ఉంటూండడం వల్ల పరిచయం బాగా ఉంది. అతను బస్సు గురించి అడిగి, ''పోనీలేండి..ఇంకా వెళ్ళి పోలేదన్నమాట'' అని కూర్చున్నాడు.

అతడితో కలిసి పావుగంట ఎదురు చూసినా బస్సు రాలేదు. టైమంతా ఈ ఎదరుచూడ్డంతోనే గడిచిపోయేలా ఉంది. ఊరికి బాగా చివర్లో ఉంటున్నామేమో ఊళ్ళోకి వెళ్లాలంటే బస్సు తప్ప వేరే మార్గ మేమీ లేదు. రిక్షాలు అప్పుడప్పుడు మాత్రం దొరుకుతాయి. వాళ్ళు చాలా అడుగుతారు. ఎంతసేపూ బస్సుల్ని తిట్టుకునేదేనా అని విశ్వనాథం టాపిక్ మార్చాడు. అది ఆఫీసర్ల జులుం గురించి.

విశ్వనాథం ఆఫీసులో గుమాస్తా. అతడిపైన ముగ్గురు ఆఫీసర్లున్నా రు. అందర్లోకీ చిన్న ఆఫీసరు అతడికి ఏదో పని చెప్పడం వల్ల అతనిప్పుడు బయల్దేరవలసి వచ్చింది. లేకపోతే సెలవు పూట హాయిగా ఇంట్లో గడపవలసిందట.

మా ఆఫీసులో నాకెప్పుడూ జులుం బాధ కనబడలేదు. అంతా ఎవరి పని వారు చేసుకునిపోతారు. అయినా కొంత మనలోనే ఉన్నదని నా అనుమానం. ఆఫీసర్లని మెప్పించడం కోసం తమకేదో పలుకుబడి ఉన్నట్లు క్రింది వాళ్ళు అంటారు.అది నిజమేననుకుని వాళ్ళు పని అప్పగిస్తారు. వీళ్ళేమో తిట్టుకుంటూ ఆ పని చేస్తారు.

పై అధికారులను కాకాపట్టడం, క్రింది వాళ్ళపై అథార్టీ చేయడం - ప్రతీ ఒక్కడూ చేయడం వల్లనే ఆఫీసుల్లో ఈ జులుం కొనసాగుతున్నదని నా అభిప్రాయం.

మేమిలా చర్చలు చేస్తూండగానే మా ముందు కారొకటి ఆగింది. అందులోంచి ఓ బుర్ర తొంగి చూసింది ''హలో విశ్వనాథం. ఊళ్ళోకెళ్ళాలా, లిఫ్టు కావాలా?'' అందా తలకాయ.

''అబ్బే వద్దు సార్..చిన్న పని మీద ఇక్కడకు వచ్చాను'' అన్నాడు విశ్వనాథం తనకు చేతనైన మొత్తం వినయాన్ని ప్రదర్శిస్తూ.

కారు వెళ్ళిపోయింది.

''ఆయన మా పెద్ద ఆఫీసరు. నేనంటే చాలా యిష్టం. అడక్కుండానే లిఫ్టిస్తానన్నాడు. నేనొప్పుకుంటే మీకూ ఛాన్సు తగిలేది'' అన్నాడు విశ్వనాథం.

''మంచి ఛాన్సు. ఉపయోగించుకోవలసింది'' అన్నాను. ఇంకా ఎక్కడా బస్సు వచ్చే జాడలేదు. నాకు అతడి మీద కాస్త చిరాకు కలిగింది. తనతో పాటు మాకూ మంచి అవకాశం పోగొట్టాడు.

''అత్యవసర పరిస్థితుల్లో తప్ప పెద్ద వాళ్ళ సాయం పొందకూడదు. ఈ విషయం మీరు కూడా బాగా గుర్తుంచుకోండి'' అన్నాడు విశ్వనాథం.

ఎవరు సాయపడతానన్నా అతను సాధారణంగా అంగీకరించడట. ''ప్రతి మనిషికీ నిజంగానే ఎదుటివాడు సాయపడవలసిన అవసరం ఏదో ఒక రోజున వస్తుంది. చీటికీ

మాటికీ చిన్న చిన్న సాయాలకు కక్కుర్తిపడే వాడికి అసలు సమయంలో ఎవ్వ సాయపడరు. అందుకే నేను గుడ్‌విల్‌ను రిజర్వు చేసుకుంటాను,'' అన్నాడతను.

ఇంతలో అతడి ముందు ఓ స్కూటర్ ఆగింది. అతడి చిన్న ఆఫీసరు పలుకరించి ి ఇస్తానన్నాడు. విశ్వనాథం తను ఊళ్ళోకి వెళ్ళడంలేదని అబద్ధం చెప్పాడు. స్కూ వెళ్ళిపోయింది.

అంతవరకూ నేను విశ్వనాథాన్ని అనుమానిస్తున్నాను. తనతోపాటు మాకూ ి దొరకడం ఇష్టంలేక కార్లో వెళ్ళలేదేమోనని. కొంతమంది అలాగే ఉంటారు. తమకేమీ న లేకున్నా సరే తమ వల్ల ఎదుటివాళ్ళు ప్రయోజనం పొందడం వారికి ఇష్టముండదు.విశ్వనా కూడా అదే తరగతికి చెందిన వాడేమోననుకున్నాను. కానీ ఇప్పుడు స్కూటరు ి కాదనడంతోనే అతడలాంటివాడు కాదని తెలిసిపోయింది. నిజంగానే ఇతడికి ఎదుటివ సాయం తీసుకొనడం ఇష్టముండదన్నమాట.

ఆ రోజు బస్సుకేమైనా అయిందో ఏమో ఇంకా రాలేదు. టైము అయిదుంపావయిం నాకు చిరాకు వచ్చేస్తోంది. విశ్వనాథం హుషారుగానే ఉన్నాడు. అతడి పని మరీ అ అర్జంటేమీ కాదుట. ఈ వేళ కాకపోతే రేపు అన్నాడు. అయితే అతడితో కబుర్ల కోసం మేవ ఉండిపోవలసి వచ్చింది. లేకపోతే వెనక్కు పోదామా అనుకుంటున్నాం.

ఇంతలో మా ముందు ఓ సైకిలు ఆగింది, ''ఊళ్ళోకా సర్''

''అవును'' అన్నాడు విశ్వనాథం ముక్తసరిగా.

''సైకిలెక్కండి సార్. బస్సు ఎప్పటికోస్తుందో ఏమో'' అన్నాడతను.

విశ్వనాథం నాకేసి ఇబ్బందిగా చూసి ''బస్సు వస్తుందన్న నమ్మకం నాకు పోతో మరి నేను వెళ్ళి వచ్చేదా?'' అన్నాడు.

అతడిలోని ఈ మార్పుకు ఆశ్చర్యపడుతూ..''అతనెవరు?'' అనడిగాను.

''మా ఆఫీసులో ప్యూన్'' అన్నాడు విశ్వనాథం.

అతణ్ణెక్కించుకున్న సైకిలు బరువుగా వెళ్ళిపోయింది.

''కారు, స్కూటరు అయితే లిఫ్టు ఇచ్చిన వాళ్ళకు శ్రమ ఉండదు. సైకిలయి తొక్కేవాడు మరోమనిషి బరువు లాగాలి'' అంది శ్రీమతి.

''ఏం చేస్తాడు? అతను బొత్తిగా గుమాస్తా అయిపోయాడు. అతను కార్లో లి ఒప్పుకోవాలంటే ప్యూనుకి కారుండాలి'' అన్నాను.

విశ్వనాథం ఆఫీసులో జులుం అంటూ ఉంటే అదెందుకుందో నాకిప్పుడు తె పోయింది. శ్రీమతితో ఏదో అనాలనుకున్నాను. కానీ అనలేదు. ఎందుకంటే అప్పుడే బ వచ్చింది.

*(ఆంధ్రభూమి మాసపత్రిక - 1983-*